# యెషయా 62 విశ్వవ్యాపిత 21 రోజుల ఉపవాసం

ఇశ్రాయేలు కోసం యెషయా 62 విశ్వవాప్త 21 రోజుల ప్రార్థన, ఉపవాసం (మే 7-28, 2023)

యెరూషలేము, ఇశ్రాయేలు పట్ల దేవుని రక్షణ వాగ్దానాలు, ప్రణాళికల నెరవేర్పు కోసం 21 రోజులపాటు (మే 7-28) కనీసం రోజుకు 1 గంటసేపు ప్రార్థన చేయడానికి సమకూడ బోతున్న పది లక్షలకంటే ఎక్కువమంది విశ్వాసులతో జతకట్టండి. కొంతమంది ఒంటరిగా, మిగిలినవారు ఇద్దరు లేక అంతకు మించి (మత్తయి 18:20) దూరంగానైనా, ముఖాముఖిగానైనా, వారి ఇంట్లో, ఆఫీసులో, వరండాలో లేక వారి చర్చిలో – ఎక్కడైనా సరే.

లావ్ ఎంగెల్, జేసన్ హబ్బర్డ్, మైక్ బికెల్ లు తమలాంటి అనేక వేల రకాల పరిచర్యలతో కలిసి పది లక్షలమంది విశ్వాసుల్ని సమకూర్చారు. వారంతా కలిసి ఒక గంభీరమైన విశ్వవ్యాప్త సమాజంగా సమకూడి (మే 7-28) అనేక విధాలైన ఉపవాసాలతో ఇశ్రాయేలు పట్ల ప్రభువు ఉద్దేశాల నెరవేర్పు కోసం మాత్రమే కాక కనీసం పది కోట్లమంది విజ్ఞాపనకర్తలు యెషయా 62:6 లోని ఆయన వాగ్దానం ప్రకారం ''ఎన్నికచేసి'' ''నియమించి'' ''ముద్రించి'' ప్రభువుకు ఆయన వాగ్దానాలను గుర్తుచేసేలా ప్రార్థించడానికి సిద్ధమయ్యారు.

''యెరూషలేమా, నీ ప్రాకారముల మీద నేను కావలి వారిని ఉంచి యున్నాను. రేయైన పగలైన వారు మౌనముగా ఉండరు. యెహోవా జ్ఞాపకకర్తలారా, విశ్రమింపకుడి. ఆయన యెరూషలేమును స్థాపించువరకు లోకమంతట దానికి ప్రసిద్ధి కలుగజేయు వరకు (యేసు రాకడ సమయంలో) ఆయనను విశ్రమింపనియ్యకుడి.'' (యెషయా 62:6-7).

మార్చి 7 న ఈ ఉపవాసం గురించి ప్రకటన చేసిన తరువాతి మూడు వారాల్లో పది లక్షల మందికి పైగా విశ్వాసులు అనేక విధాలుగా దీనిలో పాల్గొనడానికి ఏర్పరచబడ్డారు. మే 7 నాటికి పదిలక్షల మందికంటే ఎక్కువైన విశ్వాసులు ఈ 21 రోజుల ఉపవాసాల్లో పాల్గొంటారు (కొందరు

కేవలం ద్రవాహారంతో, కొందరు కేవలం కాయగూరలతో లేక పండ్లరసాలతో లేక రోజులో ఒక్క భోజనం మాత్రమే చేస్తూ, లేక "మీడియా ఉపవాసం"తో గడుపుతూ ఆయన మహిమ ప్రత్యక్షతకోసం ప్రార్ధనలో పాల్గొంటారు (నిర్గమ 33:18).

ఐహెచ్ఓపికెసి ప్రార్ధనా సమావేశం మూడు వారాలపాటు (మే 7-28) రోజుకు ఇరవైనాలుగు గంటలు ఆరాధనలో, ఇశ్రాయేలుకోసం ప్రార్ధనలో గడపడానికి నిశ్చయించుకుంది. ఐహెచ్ఓపికెసి లో పనిచేసే 300 మందికి పైగా పూర్తికాల సిబ్బంది ఆ 21 రోజుల్లో ప్రతిరోజు 6-12 గంటలు మా ప్రార్ధనా గదిలో గడపడానికి కృతనిశ్చయులయ్యారు. తమ అనుదిన కార్యకలాపాలను పక్కనబెట్టి ఇందులో పాల్గొనడానికి తీర్మానించుకున్నందుకు వారికి నేను కృతజ్ఞుణ్ణి. ఐహెచ్ఓపికెసి ప్రపంచవ్యాప్తంగా ఈ ఉద్యమంలో పాల్గొంటున్న అనేక కేంద్రాల్లో ఒకటి మాత్రమే. మీ సంఘం లేక పరిచర్య కూడా అలాంటి ఒక కేంద్రంగా ఉండాలని కోరితే Isaiah62Fast.com లేక https://rb.gy/8orcjp ఫేస్‌బుక్ పేజీ చూడండి.

Isaiah62Fast.com 21 రోజుల ఉపవాస దీక్షకోసం విశ్వాసుల్ని పోగుచేసి వారికి పరిచర్య వనరులను, క్రమమైన సమాచారాన్ని అందించే కేంద్రాలుగా ఉండడానికి ఆసక్తి గల సంఘాలు, పరిచర్యలు, బైబిల స్టడీలు, యౌవన గుంపులను గుర్తించడం కోసం ఏర్పాటు చేయబడింది. మీ సంఘం లేక పరిచర్య Isaiah62Fast.com లో నమోదు చేసుకోడానికి, ఇంకా ఇతర సమాచారం కోసం, ఇక్కడ ఇచ్చిన ఈ లింక్‌ని ఉపయోగించండి.

Isaiah62Fast.com శాఖాపరమైన అంశాలను పట్టించుకోదు గాని, ప్రతి స్థాయిలోని విశ్వాసులను దీనిలో పాల్గొనాలని ఆహ్వానిస్తుంది.

**పది కోట్లమంది ఎందుకు?** గత అనేక సంవత్సరాల్లో ప్రభువు అనేకమందికి అనేక మార్గాల్లో ఈ 10 కోట్లమంది అనే సంఖ్యను కనపరిచాడు. ఎరిక్ వాట్, జేసన్ హబ్బర్డ్ (ఐపిసి), వారి బృందం ఐహెచ్ఓపికెసి ని గత కొద్ది సంవత్సరాల్లో అనేకసార్లు కలిశారు. వారు అందరూ కలిసి

దాదాపు 13 కోట్లమంది (ప్రారంభంలో ఈ సంఖ్యను నమ్మడం నాకు కష్టసాధ్యంగా తోచింది) విశ్వాసులు ఉన్న 5000 కంటే అధికమైన ప్రార్థనా సమూఖ్యలను నిర్వహించే నాయకులతో క్రమంగా సంప్రదిస్తూ వారి ప్రతినిధులుగా ఉన్నారు. వారు కొద్దికాలం క్రితం మమ్మల్ని కలిసినప్పుడు (డిసెంబర్, 2022) పైన చెప్పిన 5000 కు పైగా ప్రార్థనా సమూఖ్యల నాయకులు, వాటిలో సభ్యులైన 13 కోట్లమంది విజ్ఞాపనకర్తలు 110cities.com అనే కార్యాచరణ ద్వారా 2023 లో నాలుగుసార్లు సమావేశమై ఈ భూమిపై ఉన్న ఒక భౌగోళిక ప్రాంతం గురించి ప్రార్థన చేయబోతున్నారని మాకు వివరించారు. ఈ విధంగా 10 కోట్లమందికంటే అధికసంఖ్యలో విశ్వాసులు ఒకే భౌగోళిక ప్రాంతం గురించి ఒకే రోజున ఐక్యంగా ఒక సంవత్సరంలో నాలుగుసార్లు ప్రార్థించడం అనే విషయం నేను ఆలోచించినప్పుడు ఎంతో ఉత్తేజభరితుణ్ణి అయ్యాను (యోహాను 17: 21-23 చూడండి).

ఈ పదికోట్ల మంది 2023 జనవరి 22 న చైనా కోసం, ఏప్రిల్ 17 న మధ్యప్రాచ్యం కోసం ప్రార్థన చేశారు. అలాగే మే 28 న ఇశ్రాయేలు కోసం, అక్టోబరు 31న ఇండియా కోసం ప్రార్థిస్తారు. ఈ పదికోట్ల మంది విశ్వాసులు యేసుకి, ఆయన ఇచ్చిన మహా ఆజ్ఞకు లోతుగా కట్టుబడి ఉన్నప్పటికీ వారిలో ఎక్కువమందికి ప్రభువు ఇశ్రాయేలు పట్ల కలిగి ఉన్న ఉద్దేశాల విషయంలో సరైన అవగాహన లేదు. కానీ ఈ పది కోట్ల మంది జనవరి 22 న చైనాకోసం చేసినట్టే ఇశ్రాయేలు కోసం ప్రార్థన చేస్తారు. అయితే వారు మే 28 నాటికి ముందు 21 రోజులు ఉపవాసం ఉండి, ఇశ్రాయేలు పట్ల దేవుని ఉద్దేశాలను తమ హృదయాలపై ముద్రించడం కోసం తమపై ‘‘పరిశుద్ధాత్మ ఆవరింపు’’ దయచేయమని ప్రార్థిస్తారు.

సారాంశం

ప్రతిరోజు కనీసం ఒక గంటపాటు ఒంటరిగానైనా, ఇద్దరు (మత్తయి 18:20) అంతకంటే ఎక్కువమందితో దూరంగా ఉన్నా, ముఖాముఖిగానైనా కలిసి ప్రార్థించబోయే పది

లక్షలమందితో జతకలిసి మే 28 నాటికి 10 కోట్లమందిని సమకూర్చమని పరిశుద్ధాత్మను అడగండి.

యెరూషలేము, ఇశ్రాయేలు కోసం ప్రార్థించడం ఎందుకు అంత విలువైనది?

ఇశ్రాయేలు యొక్క జాతీయ పశ్చాత్తాపం (అపొ.కా.3:19), యేసే మెస్సీయ అని ఒప్పుకోవడం (మత్తయి 23:39) యేసు ప్రభుని రెండవరాకడకు, ఆయన మహా ఆజ్ఞకు, ఈ భూమి అంతటికీ ''మృతులలోనుండి జీవం'' (రోమా 11:15) అనేవాటికి లోతుగా సంబంధం కలిగి ఉంది. కీర్తనలు 118:26 లో చెప్పినట్లు యెరూషలేము నాయకులు ఆయనను మెస్సీయగా అంగీకరించేవరకు ఆయన రెండవ రాకడ సంభవించదు.

''యెరూషలేమా, యెరూషలేమా, ప్రవక్తలను చంపుచును నీ యొద్దకు పంపబడిన వారిని రాళ్లతో కొట్టుచును ఉండుదానా, కోడి తన పిల్లలను రెక్కల క్రిందికేలాగు చేర్చుకొనునో ఆలాగే నేనును నీ పిల్లలను ఎన్నోమారులు చేర్చుకొనవలెనని యుంటిని గాని మీరు ఒల్లకపోతిరి. ఇదిగో మీ యిల్లు మీకు విడువబడి యున్నది. ఇది మొదలుకొని -ప్రభువు పేరట వచ్చువాడు (ఆ విధంగా ఆయనను మెస్సీయ అని అంగీకరిస్తారు- కీర్తనలు 118:26) స్తుతింపబడు గాకని మీరు చెప్పువరకు నన్ను చూడరని మీతో చెప్పుచున్నాను'' (మత్తయి 23:37-39).

''ప్రభువు సముఖము నుండి విశ్రాంతి కాలములు వచ్చునట్లును మీకొరకు నియమించిన క్రీస్తు యేసును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి. అన్నిటికి కుదురుబాటు కాలములు వచ్చునని దేవుడు ఆది నుండి తన పరిశుద్ధ ప్రవక్తల నోట పలికించెను. అంతవరకు యేసు పరలోక నివాసియై యుండుట ఆవశ్యకము.'' (అపొ.కా.3:19-21).

దేవుడు విశ్వాసులైన అన్యజనుల ద్వారా ఇశ్రాయేలు జాతి అంత్యదినాల్లో యేసును అంగీకరించేలా ప్రేరేపిస్తాడని పౌలు చెప్పాడు.

‘‘కాబట్టి నేనడుగునది ఏమనగా, వారు పడిపోవునట్లుగా తొట్రిల్లిరా? అట్లనరాదు. వారికి రోషము పుట్టించుటకై వారి తొట్రుపాటువలన అన్యజనులకు రక్షణ కలిగెను. వారి తొట్రుపాటు లోకమునకు ఐశ్వర్యమును, వారి క్షీణత అన్యజనులకు ఐశ్వర్యమును అయిన యెడల వారి పరిపూర్ణత యెంత యెక్కువగా ఐశ్వర్యకరమగును! అన్యజనులగు మీతో నేను మాటలాడుచున్నాను. నేను అన్యజనులకు అపొస్తలుడనై యున్నాను గనుక ఏ విధమున నైనను నా రక్తసంబంధులకు రోషము పుట్టించి, వారిలో కొందరినైనను రక్షింపవలెనని నా పరిచర్యను ఘనపరచుచున్నాను. వారిని విసర్జించుట, లోకమును దేవునితో సమాధానపరచుట అయిన యెడల, వారిని చేర్చుకొనుట యేమగును? మృతులు సజీవులైనట్టే అగును గదా?’’ (రోమా 11.11-15).

ఈ 21 రోజుల విశ్వవ్యాప్త యెషయా 62 ఉపవాసం ఈనాడు సర్వదేశాల్లో వ్యాపించి ఉన్న సంఘం అనే క్రీస్తు శరీరంలో ఇశ్రాయేలు గురించిన బైబిలు సంభాషణకు ఒక గొప్ప ఉత్ప్రేరకంగా పని చేస్తుందని మేము విశ్వసిస్తున్నాం. ఈ ఉపవాసం పెంతెకొస్తు ఆదివారమైన మే 28 న ముగుస్తుంది. ఆ రోజున పదికోట్ల మంది 2023 లో నాలుగుసార్లు విశ్వాసులు జేసన్ హబ్బర్డ్, ఎరిక్ వాట్, ఇంకా ‘‘110 నగరాల’’ బృందం ఆధ్వర్యంలో ఇశ్రాయేలు కోసం ప్రార్థిస్తుంటారు. అదే విధంగా ఏప్రిల్ 17 న కూడా పదికోట్ల మంది విశ్వాసులు మధ్యప్రాచ్యం అంతటి నిమిత్తం ప్రార్థించి ఉంటారు.

ఇశ్రాయేలు పట్ల దేవుని వాగ్దానాల నెరవేర్పుకోసం రోజుకు 24 గంటలు, 21 రోజులపాటు పది లక్షలమంది కంటే ఎక్కువమంది ఐక్యంగా ప్రార్థించడం చరిత్రలో మొదటిసారి అవుతుంది. ఈ ప్రార్థన యొక్క ప్రత్యేకత ఇశ్రాయేలు పట్ల దేవుడు కలిగి ఉన్న ఉద్దేశాల నెరవేర్పుకు ‘‘నిర్ణయకాలములు’’ త్వరగా రాబోతున్నాయనడానికి ఒక సూచన గా ఉంది. (కీర్తన 102:13,18)

‘‘నీవు లేచి సీయోనును కరుణించెదవు, దాని మీద దయ చూపుటకు కాలము వచ్చెను, నిర్ణయకాలమే వచ్చెను. దాని రాళ్లు నీ సేవకులకు ప్రియములు, వారు దాని మంటిని కనికరించుదురు. అప్పుడు అన్యజనులు యెహోవా నామమునకును భూరాజులందరు నీ మహిమకును భయపడెదరు. ఏలయనగా యెహోవా సీయోనును కట్టియున్నాడు, ఆయన తన మహిమతో ప్రత్యక్షమాయెను. ఆయన దిక్కులేని దరిద్రుల ప్రార్థన నిరాకరింపక వారి ప్రార్థనవైపు తిరిగి యున్నాడు. యెహోవాను సేవించుటకై జనములును రాజ్యములును కూర్చబడునప్పుడు...’’ (కీర్తనలు 102:13-18).

ఈ 21 రోజుల ఉపవాసం ఒక ‘‘విశ్వవ్యాపిత ఎస్తేరు సమయం’’ (ఎస్తేరు 4:14-16) అని చెప్పవచ్చు. ఇది అంతిమంగా కోట్లాది విశ్వాసులు ప్రార్థనలో ఏకమై ఇశ్రాయేలు పట్ల దేవుని ఉద్దేశాలను (లేఖనాల్లో ఉన్నట్టుగా) ధైర్యంగా ప్రకటించే అంతిమ విశ్వవ్యాప్త ఎస్తేరు సమయం అని చెప్పవచ్చు. వారంతా యూదులపై వ్యతిరేకత వృద్ధి చెందుతూ యేసు వచ్చేవరకు ఇశ్రాయేలుతో కలిసి నిలబడతారు (జెకర్యా 14:1-5). ఇశ్రాయేలు అనేక సంఘర్షణలను ఎదుర్కొంటూ ఉన్న ఈ సమయంలో సహితం ఈ ఉపవాసం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నది.

‘‘నీవు ఈ సమయమందు ఏమియు మాటలాడక మౌనముగా నున్నయెడల యూదులకు సహాయమును విడుదలయు మరియొక దిక్కునుండి వచ్చును గాని, నీవును నీ తండ్రి యింటివారును నశించుదురు. నీవు ఈ సమయమును బట్టియే రాజ్యమునకు వచ్చితివేమో ఆలోచించుకొనుమని చెప్పుమనెను. అప్పుడు ఎస్తేరు మొర్దెకైతో మరల ఇట్లనెను -నీవు పోయి షూషను నందు కనబడిన యూదులనందరిని సమాజ మందిరమునకు సమకూర్చి, నా నిమిత్తము ఉపవాసముండి మూడు దినములు అన్నపానముల చేయకుండుడి. నేనును నా పనికత్తెలును కూడ ఉపవాసముందుము. ప్రవేశించుట న్యాయ వ్యతిరిక్తముగా నున్నను నేను రాజునొద్దకు ప్రవేశించుదును. నేను నశించిన నశించెదను.’’ (ఎస్తేరు 4:14-16).

జెరూసలేం ప్రేయర్ హౌస్ ని 36 సంవత్సరాలుగా [jhopfan.org] నడిపిస్తున్న టామ్, కేట్ హెస్స్, యెరూషలేములో సుమారు 20 సంవత్సరాలుగా నడిపిస్తున్న రిక్, ప్యాట్రీషియా రైడింగ్స్ [succathallel.com] లకు, ఇంకా గత 20 సంవత్సరాలనుండి స్థాపించబడుతూ ఉన్న అనేక ప్రార్థనా పరిచర్యలకు నా కృతజ్ఞతలు.

ఈ ఉపవాస దీక్షలో మనం యేసు యొక్క ఔన్నత్యాన్ని ఘనపరుస్తూ ఆయన ఇచ్చిన గొప్ప ఆజ్ఞ నెరవేర్పు విషయమై యెరూషలేముపై దేవుని దీవెనలపై మన ధ్యానం ఉంచుతాం. యోహాను 17:21-23 యొక్క ఆత్మ ఐక్యతలో మనమంతా కలిసి మరెన్నో కార్యాలు సాధించగలం.

జేసన్ హబ్బర్డ్ రాసిన ''ది మొరేవియన్ మిరకిల్'' అనే ఉచిత గ్రంథాన్ని Isaiah62Fast.com లో డౌన్‌లోడ్ చేసుకోండి. దానిలో చరిత్రలో మొదటి ప్రొటెస్టంట్ మిషన్ ఉద్యమం ద్వారా (100 సంవత్సరాలపాటు) 24/7 ప్రార్థనను ప్రారంభించిన కౌంట్ జింజన్‌డార్ఫ్ గారి అద్భుతమైన కథ మీరు చదువుతారు.